# అంగరంగ వైభవంగా ఆంజనేయస్వామి శిఖర ప్రతిష్ట మహోత్సవం

- మధుబాబు సేవలు సమాజానికి మూల స్తంభాలు ఎమ్మెల్యే రాగమయి
- వేల మందికి మహా అన్నదానం



**సత్తుపల్లి జూలై05 (ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి శిఖర ప్రతిష్ట మహోత్సవం, గంగారం అభివృద్ధి దాత సీనియర్ కాంగ్రెస్ నాయకులు

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
సోమవారం | 6 | జులై | 2026 ◆ పేజీలు : 5



- సంక్షేమం అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లోకి
- ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు ప్రజా ప్రభుత్వ లక్ష్యం మంత్రి పొంగులేటి

# కల్లూరులో రూ. 15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**కల్లూరు జూలై 05: ప్రజా జ్యోతి** ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండున్నరేళ్లలలోనె ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమ ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఆదివారం సత్తుపల్లి నియోజకవర్గంలో మంత్రి విస్తృతంగా పర్యటించారు. ముందుగా కల్లూరు మండలం చిన్నకోరుకొండి గ్రామంలో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నిర్మాణం చేపడుతున్న చిన్నకోరుకొండి – కిష్టారం మరియు వైరా – నెమలి రహదారులు మధ్య ఉన్న లింక్ రోడ్ కు, తర్వాత రూ. 6కోట్ల 30లక్షల వ్యయంతో లోకవరం పెనుబల్లి రహదారి పై హైలెవల్ బ్రిడ్జి పనులకు అనతరం నగరాభివృద్ధి లో భాగంగా కల్లూరు ప్రధాన రహదారి లో రూ.93 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు, అలాగే తిరువూరు ఎక్స్ రోడ్ కల్లూరు జంక్షన్ వద్ద రూ.8కోట్ల 60 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం నుండి అశ్వరావు పేట జాతీయ రహదారి జంక్షన్ అభివృద్ధి పనులకు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్, సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ లతో కలిసి మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా

మిగతా 2 లో...

# ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి



- బోదులబండలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న శీనన్న
- అమ్మవారికి ప్రత్యేక పూజలు.. అర్చకుల వేదాశీర్వచనం
- భక్తులకు స్వయంగా వడ్డించి.. మహా అన్నదానాన్ని ప్రారంభించిన మంత్రి

**నేలకొండపల్లి, జూలై 5 ప్రజా జ్యోతి :** జననేత పొంగులేటి శీనన్న రాకతో నేలకొండపల్లి మండలం బోదుల బండ గ్రామం రాజకీయ, ఆధ్యాత్మిక కోలాహలంగా మారింది. గ్రామంలో ఆదివారం కనులపండువగా నిర్వహించిన శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మంగళవాయిద్యాల మోతలు, భక్తుల జయజయధ్వానాల నడుమ ఆలయానికి చేరుకున్న మంత్రి పొంగులేటి.. అమ్మవారి దివ్య స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన మహా అన్నదాన వితరణను ఆయన ఘనంగా ప్రారంభించి

మిగతా 2 లో...

## ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా

# విద్యా సంస్కరణలు చేపట్టాలి

- ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి



**మధిర ప్రజా జ్యోతి** పి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ మదార్ మధిర మండలం యుపిఎస్ ఖమ్మంపాడు లో స్కూల్ అసిస్టెంట్ హిందీ పండిట్ గా పనిచేస్తూ గత నెల జూన్ 30 న ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా వారి ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ను పి ఆర్ టి యు మధిర మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక క్లబ్ కాంప్లెక్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్గొండ –ఖమ్మం –వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పిఆర్సీ పెండింగ్ డి ఎ లు, సిపిఎస్ రద్దు, స్పెషల్ టెట్ తదితర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల ను పరిష్కరిస్తామని చెప్పిన ప్రభుత్వ పెద్దలు మాట

మిగతా 2 లో...

# చిరునోముల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

- గురువులను ఘనంగా సత్కరించిన విద్యార్థులు
- పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా సహకరించాలని నిర్ణయం
- వివిధ స్థాయిలలో స్థిరపడ్డ 1984 బ్యాచ్ పూర్వ విద్యార్థులు



**బోనకల్, జులై 5 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని చిరునోముల ఉన్నత పాఠశాలలో 1984, 85 సంవత్సరంలో చదువుకున్న 10వ తరగతి బ్యాచ్ 42 సంవత్సరాల అనంతరం పూర్వ విద్యార్థులు అపూర్వ ఆదివారం కలయిక జరిగింది. 1984–1985 బ్యాచ్ విద్యార్థులలో దాదాపు అందరూ వివిధ ఉన్నత స్థాయిలలోనే స్థిరపడ్డారు. ఈ అపూర్వ విద్యార్థుల కలయికు చిరునోముల గ్రామానికి చెందిన మద్రి స్వామి దాసు, వాసిరెడ్డి జగదీష్, పట్టా వెంకటేశ్వర్లు, గూడ నరసయ్య శాస్త్రి, చావా దేవేందర్ అంకురార్పణ చేశారు. ఈ సందర్భంగా విద్యా బోధన చేసిన గురువులు సీతారామదాసు, వాసిరెడ్డి సీతారామయ్యలను

మిగతా 2 లో...

# కల్లూరులో రూ. 15 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

(మొదటి పేజీ తరువాయి...)

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల విశ్వాసంతో ఏర్పడిన ఈ ప్రభుత్వం పేదల సంక్షేమం, మహిళల సాధికారత, రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం పనిచేస్తోందన్నారు. ప్రజలు అందించిన ఆశీస్సులు, దీవెనల వల్లే కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాత్రమే కాకుండా, చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను కూడా ప్రజల ఇంటి ముంగిటకు తీసుకెళ్తోందని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా పాలన కొనసాగుతోందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి అర్హత కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, గతంలో పేదలకు అందని సన్న బియ్యాన్ని ఇప్పుడు రేషన్ ద్వారా పంపిణీ చేస్తున్నామని పేర్కొన్నారు. పదేళ్లుగా కొత్త రేషన్ కార్డులు ఇవ్వని పరిస్థితిని మార్చి అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. పేదల చిరకాల స్వప్నమైన సొంత ఇంటిని సాకారం చేసేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తున్నామని తెలిపారు. మొదటి విడతలో ప్రతి నియోజకవర్గానికి సుమారు 3,500 ఇళ్లు,



రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేశామని, అనంతరం కూడా దశలవారీగా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇళ్లు అందజేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొంటూ, రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీ అమలు చేశామని తెలిపారు. రైతు భరోసా పథకం కింద అర్హులైన రైతుల ఖాతాల్లో తొలి విడతగా రూ.6వేల చొప్పున టిగ్. టిగ్ అనె మెసేజ్ ద్వారా జమ అవుతున్నాయని, రెండు మూడు రోజుల్లో పూర్తిగా అందరికీ జమ అవుతాయని వెల్లడించారు. రైతు పండించిన ప్రతి ధాన్యపు గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని, సన్న ధాన్యం సాగు చేసిన రైతులకు క్వింటాల్ కు రూ.500 ప్రోత్సాహకం అందిస్తున్నామని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించిందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు గా తీర్చిదిద్దే దిశగా ప్రణాళికాబద్ధంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. తాను కల్లూరు మండలంలో పుట్టి పెరిగిన వ్యక్తినని, పాలేరు నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ సత్తుపల్లి నియోజకవర్గం కూడా తన సొంత ప్రాంతమేనని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తానని, ఇప్పటికే సుమారు రూ.15 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి పాలన సాగిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఈ రూ.15 కోట్ల పనులతోనే అభివృద్ధి ఆగిపోదని, కొత్త మున్సిపాలిటీ అవసరాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో మరిన్ని నిధులు కేటాయించి ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. పేదల అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్, కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, కల్లూరు మున్సిపల్ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్, వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మండల అధ్యక్షులు పొట్రు అర్జున్ రావు, పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్, ఆళ్లకుంట నరసింహారావు, కౌన్సిలర్లు గుండ్ల పుల్లారావు, సర్పంచులు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముత్యాలమ్మ సన్నిధిలో మంత్రి పొంగులేటి





(మొదటి పేజీ తరువాయి...)

, స్వయంగా వడ్డించి అందరినీ ఆకట్టుకున్నారు.

### ♦ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలి

పూజల అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి అర్చకులు వేదాశీర్వచనం అందించి, తీర్థప్రసాదాలను బహూకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యతను, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయన్నారు. ముత్యాలమ్మ అమ్మవారి కృపాకటాక్షాలతో రాష్ట్ర ప్రజలంతా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి తెలంగాణ పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొడాలి గోవిందరావు, సీతారాములు, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజలి, వెంకన్న, రాధాకృష్ణమూర్తి, భూక్య సీతయ్య నాయక్, కోటేశ్వరరావు, నాయకులు, గ్రామస్తులు భక్తులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా ఆంజనేయ స్వామి శిఖర ప్రతిష్ట మహోత్సవం



(మొదటి పేజీ తరువాయి...)

మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు దాసరి మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆధ్వర్యంలో గంగారం రింగ్ సెంటర్ గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరైనారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో ఆమె పాల్గొన్నారు. అనంతరం వేల మంది భక్తులకు ఏర్పాటుచేసిన మహా అన్నాదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే, మధుబాబులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ దాసరి కుటుంబం అంటేనే గంగారానికి మూల స్తంభాలని, వారి చేసిన సేవలు సమాజానికి ఆదర్శం అని, ఆంజనేయ స్వామి శిఖర ప్రతిష్ట సొంత డబ్బులతో తయారు చేయటం, ప్రజల కోసం వారు పాటుపడే తపన అంతా ఇంతా కాదని,వారి సేవలను కొనియాడారు. స్థానిక శాసన సభ్యురాలుగా మీకు అండగా ఉంటానని,ప్రజల కోసం ఏమి చేయాలన్నా మట్టా కుటుంబం అండగా ఉంటుందని మధు బాబుకు అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వైస్ చైర్పర్సన్ బొంతు సుమలత, మధుబాబు కుటుంబ సభ్యులు, భక్తులు యూత్ సభ్యులు,అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిరునోముల పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

(మొదటి పేజీ తరువాయి...)

శాలువాలతో ఘనంగా సన్మానించి తమ రుణాన్ని పూర్వ విద్యార్థులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ జ్ఞాపకాలను ప్రస్తుత పరిస్థితులను పంచుకున్నారు. కుటుంబ సభ్యులతో సహా ఈ పూర్వ విద్యార్థుల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఒకరికొకరు తమ పూర్వ జ్ఞాపకాలను నెమరు నేర్చుకుంటూ ఆనందంతో పునికిపోయారు. ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు నిర్వహించుకున్నారు. రోజంతా అత్యంత ఉత్సాహ పూరిత వాతావరణంలో కాలం గడిపారు. 42 ఏళ్ల క్రితం ఎవరి దారిన వారు వెళ్లిపోయిన విద్యార్థులు 42 సంవత్సరాల తర్వాత తాము చదువుకున్న పాఠశాలలో కలుసుకోవడంతో వారి ఉత్సాహం, ఆనందం అవదలు దాటిపోయాయి. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ విరమణ చేసిన వారు కూడా ఉండటం విశేషం. ఈ విధంగా పూర్వ విద్యార్థులు ఒకరిని ఒకరు కౌగిలించుకుంటూ ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా కూడా సహకరించాలని నిర్ణయించారు. అదేవిధంగా పాఠశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని కూడా నిర్ణయించారు. పాఠశాల అభివృద్ధికి తమ శక్తి మేరకు అన్నిరకాలుగా సహకరించాలని నిర్ణయించడం విశేషం. ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారు. వీరిలో కొంతమంది వ్యాపార రంగంలో ఉన్నత స్థానంలో స్థిరపడగా మరికొంతమంది ఉద్యోగాలలో స్థిరపడ్డారు. ఓ ఇద్దరూ అమెరికాలో సాఫ్ట్వేర్ ఉద్యోగులుగా ఉన్నారు. మిగిలిన వారందరూ భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తూ స్థిరపడ్డారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మర్రి స్వామిదాసు, వాసిరెడ్డి జగదీష్, సి రవికుమార్, గూడ నరసయ్య శాస్త్రి, పట్టా వెంకటేశ్వర్లు, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, చావ దేవేందర్ ,శాఖమూరి జ్యోతి, తేళ్ల కృష్ణప్రసాద్, వేపచేదు ఉపేందర్, గుడిమల్ల పుల్లారావు, తన్నీరు నవీన్, తోటకూర బసవయ్య, కిన్నెర వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. చిరునోముల ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ కార్యదర్శి శాఖమూరి శ్రీరామ్, సర్పంచ్ అనుమోలు చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా విద్యా సంస్కరణలు చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

నిలబెట్టుకోవాలనిఆయన కోరారు. రిటైర్డ్ అయిన ఉపాధ్యాయుల పెన్షనరీ బెనిఫిట్స్ ను వెంటనే విడుదల చేయాలని ఆ దిశగా ప్రభుత్వ చర్యలు ఉండాలని పేర్కొన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి హెల్త్ ప్రీమియం గత రెండు నెలలుగా కట్ చేస్తూ నేటికీ హెల్త్ కార్డులు జారీ చేయకపోవడం శోచనీయమని వెంటనే హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలు, తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు, పాఠశాలల కుదింపు తదితర కార్యక్రమాలతో విద్యాసంస్కరణలు చేపట్టిందని విద్యాసంస్కరణల విషయంలో ఉపాధ్యాయ సంఘం నాయకులను మేధావులను విద్యావేత్తలను భాగస్వామ్యం చేయాలని విద్యా సంస్కరణలు ప్రభుత్వ పాఠశాలలు బలహీన పడకుండా ప్రభుత్వ విద్యారంగం బలోపేతమయ్యేలా ఉండాలని పేర్కొన్నారు. షేక్ మదార్ గారు పిఆర్టియు సంఘం పట్ల నిబద్ధతతో పనిచేస్తూ క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా, నాయకునిగా మంచి పేరు తెచ్చుకున్నారని మధిర ప్రాంతంలో సంఘ ఎదుగుదలలో వారి తోడ్పాటు అభినందనీయమని పేర్కొన్నారు. మదార్ కి ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారి భావి జీవితం సుఖ సంతోషాలతో గడవాలని భవిష్యత్తులో కూడా సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటూ సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సోమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మధిర మండల విద్యాశాఖాధికారి సిహెచ్ మురళీ మోహన్ రావు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కట్టా




శేఖర్ రావు, ఆర్ రంగారావు సూర్య పేట జిల్లా అధ్యక్షులు టి జితేందర్ రెడ్డి పి ఆర్ పి ఏ రాష్ట్ర అధ్యక్షులు మాజీ జిల్లా అధ్యక్షులు మోత్కూరి మధు, యన్ కృష్ణమోహన్, యలమద్ది వెంకటేశ్వర్లు చిత్తలూరి ప్రసాద్,పత్రికా ఉప సంపాదకులు కె విరమణ★ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మారెడ్డి, విజయ్ అమృత కుమార్, రత్న కుమార్ రాష్ట్ర బాధ్యులు డి వెంకటేశ్వరరావు,రాయల నరసింహారావు, రెబ్బా శ్రీనివాసరావు జిల్లా బాధ్యులు రవి కుమార్ కొమ్ము శ్రీనివాసరావు, లింగం సతీష్, గుడిపూడి శ్రీనివాసరావు మధిర మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చిలుకూరి సత్యనారాయణరెడ్డి పోలే సుధాకర్, తల్లాడ మండల అధ్యక్షులు గోపాల కృష్ణ, చింతకాని మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి వైరా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెలిసెట్టి నరసింహారావు వేమిరెడ్డి గోవర్ధన్ రెడ్డి టిఆర్టియు రాష్ట్ర జిల్లా మండల కార్యవర్గ సభ్యులు★ వివిధ రాజకీయ పార్టీ నాయకులు ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మదర్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొన్నారు

### ఐదేళ్ల గా పట్టా కోసం అధికారులు... నాయకుల చుట్టూ తిరిగా...

# ప్రజా దర్బార్ తో పట్టా ఇంటికి తీసుకొచ్చి ఇచ్చారు

- **బాధితుడు భావోద్వేగంతో మంత్రి శ్రీనివాసరెడ్డి కృతజ్ఞతలు**





**నేలకొండపల్లి, జూలై 5 ప్రజా జ్యోతి :** తన తండ్రి చనిపోయాడని...తమ వారసత్వం కు చెందిన భూమి ని తమ కుటుంబ సభ్యుల పేరు మీద పట్టాదారు పుస్తకాలు ఇవ్వాలని ఐదేళ్లగా కార్యాలయం చుట్టూ తిరిగినా... ఫలితం లేదు..అప్పటి అధికార పార్టీ నాయకులు...అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగినా పట్టా రాలేదు...ప్రజాదర్బార్ తో పట్టాను ఇంటికి వచ్చి ఇచ్చారని బాధితుడు మంత్రి శ్రీనివాసరెడ్డి ఎదుట భావోద్వేగంతో వివరించారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ పర్యటన సందర్భంగా ఓ లబ్దిదారుడు తన ఆవేదన ను వెలుబుచ్చారు. నేలకొండపల్లి మండలం లోని రాజేశ్వరపురం గ్రామానికి చెందిన తాళ్లూరి వెంకటేశ్వర్లు అనే రైతుకు 'చెందిన ఐదు ఎకరాలకు పట్టాదారు పాసు పుస్తకం కోసం ప్రతీ రోజు కార్యాలయం చుట్టూ తిరిగాడు. తన తండ్రి మృతి చెందటంతో ఐదు ఎకరాల ను తన కుటుంబ సభ్యుల పేరు మీదన పుస్తకాలు ఇవ్వాలని అప్పటి అధికార పార్టీ నాయకులు, సంబంధిత అధికారుల వద్ద కు ప్రతీ రోజు కాళ్ల అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని వాపోయారు. మంత్రి శ్రీనివాసరెడ్డి బోదులబండ లో నిర్వహించిన ప్రజా దర్బార్ లో పట్ టాదారు పాసు పుస్తకం కోసం మంత్రికి వినతి పత్రం అందించారు. అంతే స్పందించిన మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రెవిన్యూ అధికారులు పట్టాదారు పుస్తకాలను తన ఇంటికి వచ్చి అందించారని సదరు రైతు భావోద్వేగంతో వాపోయారు. తన కష్టం ను తీర్చేందుకు దేవుడులా ఇంటికి వచ్చి వరం ఇచ్చినట్లుగా ఉందని మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. సత్వరమే తమ సమస్యను పరిష్కరించిన మంత్రి కి తమ కుటుంబం పాదాభివందనాలు చేసిన తక్కువ నేనన్నారు. ప్రజా దర్బార్ నా జీవితం లో వెలుగులు నింపిందన్నారు. మంత్రి కి జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, మండల అధ్యక్షుడు కొడాలి గోవిందరావు, సర్పంచ్ కట్టేకోల నాగార్జున, జెర్రిపోతుల అంజని, దండా పుల్లయ్య, మైశా శంకర్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీ కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి కుసుమ థాయ్ అలాంకు ఆహ్వానం

- **జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివాసి కాంగ్రెస్ నేషనల్ కో ఆర్డినేటర్,తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి  కుసుమ థాయ్ అలాం సోమవారం భద్రాచలంలో జరిగే ఆదివాసి సమావేశానికి  వెళ్తూ మార్గమధ్యంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయమునకు విచ్చేసిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సాధరస్వాగతం పలికి కండువా కప్పి సత్కరించారు.  ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ కుసుమ థాయ్ అలాం కు అభినందనలు తెలిపి,డిల్లీ నుండి భద్రాచలం లో ఆదివాసి సమావేశానికి హాజరు కావడం అభినందనీయమని ,ఖమ్మం జిల్లా లో ఆదివాసి కాంగ్రెస్ ను బలోపేతం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అద్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్,కిలారు అనిల్ కుమార్,మూడుముంతల గంగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రామదాసు మందిరంలో విజయనగరం భక్తులు కచేరీ





**నేలకొండపల్లి, జులై 5 ప్రజా జ్యోతి:** భక్తరామదాసు ధ్యాన మందిరంలో ఆదివారం విజయనగరం కు చెందిన భక్తులు కచేరీ నిర్వహించారు. విజయనగరం శ్రీరామదాసు సంకీర్తన ప్రచార సమితి పదో వార్షికోత్సవం సందర్భంగా 30 మంది భక్తులు మందిరంలో రామదాసు కీర్తనల కచేరీ నిర్వహించారు. రామదాసును కీర్తిస్తూ నిర్వహించిన కచేరీ విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయనగర సంకీర్తన ప్రచార సమితి ప్రతినిధులు నౌడూరి కాళీప్రసాద్, వెంకటసుబ్బయ్య, జగన్నాధరాజు, స్థానిక రామదాసు ధ్యాన మందిరం పూజారి సామిత్రి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## అరుణను పరామర్శించిన మందపాటి ప్రభాకర్ రెడ్డి



**సత్తుపల్లి జూలై 05 (ప్రజా జ్యోతి)** పట్టణంలోని 21వార్డు లో గల ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షుడు అర్వపల్లి సందీప్ గౌడ్ వారు మాతృమూర్తి అరుణకు గత కొద్ది రోజుల క్రితం గాయం అయింది. 21 వ వార్డు కౌన్సిలర్ మందపాటి ప్రభాకర్ రెడ్డి ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని పలు సూచనలు, సలహాలు అందజేశారు.

## సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా ఐఎన్టీయూసీ

- **ఏరియా క్షేత్రస్థాయి సమావేశంలో ఐఎన్టియుసి**

**సత్తుపల్లి జూలై05(ప్రజా జ్యోతి )**సత్తుపల్లి ఏరియా జనరల్ మేనేజర్ చింతల శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం స్ట్రక్చర్ సమావేశం జి.ఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఆదివారం నిర్వహించారు.సత్తుపల్లి ఏరియా పరిధిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను, పరిష్కరించాలని ఏరియా అధికారులతో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో ఐ.ఎన్.టి.యూ.సీ నాయకులు కోరారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో పలు అంశాలను ప్రస్తావించారు. ముఖ్యంగా సత్తుపల్లి జి.ఎం కార్యాలయంలో పర్సనల్ డిపార్ట్మెంట్ ,ఫైనాన్స్ డిపార్ట్మెంట్ కి ఏర్పాటు, ఉద్యోగుల నివసించే కాలనీలో  కమ్యూనిటీ హాల్ ఏసి లు ఏర్పాటు, ఇండోర్ స్టేడియం ప్రారంభించాలని,చిల్డ్రన్ పార్క్,కాంపౌండ్ వాల్ ఎత్తు పెంపు, చుట్టూ లైటింగ్ ఏర్పాటు చేయాలని, డిస్పెన్సరీలో మౌలిక వసతులు మెరుగుపరుస్తూ ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయాలని,ఐ.ఈ.డి స్టడీ ప్రకారం సత్తుపల్లి ఏరియా లో మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ టెక్నీషియన్లు సర్దుబాటు చేయాలని కోరారు. అదేవిధంగా గతంలో జరిగే స్ట్రక్చర్ మీటింగ్ అంశాలపై చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.ప్రాతినిధ్య సంఘం నాయకులు ప్రస్తావించిన పనులను పరిష్కరించవలసిందిగా సంబంధిత, అధికారులను ఆదేశించారు. ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కృషి చేస్తుందని , ఇప్పటివరకు ఏ విధంగా ఉత్పత్తి లక్ష్యసాధనలో సహకరించారో ఇకముందు కూడా సహకరించి సంస్థ పురోఅభివృద్ధిలో తోడ్పడాలని,జనరల్ మేనేజర్ ను కోరారు.ఈ కార్యక్రమంలో ఏరియా అధికారులు బొల్లం శ్రీనివాస్ ( ఎస్ ఓ టు జి.ఎం ) ప్రహ్లాద్ ( ప్రాజెక్ట్ ఆఫీసర్,జే.వి.ఆర్ ఓసి )సునీల్ వర్మ(ప్రాజెక్ట్ ఆఫీసర్,కిష్టారం ఓసి ) శ్రీనివాస్ రావు ( ప్రాజెక్ట్ ఇంజినీర్ )సోమశేఖర్ ( ఏరియా ఇంజనీర్) తిరుపతి (పర్సనల్ ఆఫీసర్ )సురేష్ (డీజీఎం , జే.వి.ఆర్ సి.హెచ్.పి ) ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ అధికారులు,సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు, సంక్షేమ అధికారులు కావ్య, శ్రీనివాస్ ఇతర డిపార్ట్మెంట్ల అధికారులు, ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘం నాయకులు క్రాంతి కుమార్, కోటేశ్వరరావు , నాగ ప్రకాష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలి

- **సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**
- **తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ అభినందనీయం**
- **ప్రముఖ వైద్యులు డాక్టర్ సీ.భారవి**





**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:**ప్రభుత్వం వైద్య రంగాన్ని మరింత బలోపేతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ వద్ద గల తమ్మినేని సుబ్బయ్య భవన్లో ప్రతి నెల మొదటి ఆదివారం తమ్మినేని సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ఆదివారం నిర్వహించారు.  ఈ సందర్భంగా మెడికల్ క్యాంపుకు వచ్చే రోగులకు కాళ్ళ రామారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఆల్పాహార కార్యక్రమా న్ని నున్నా ప్రారంభించారు. నున్నా మాట్లాడుతూ...ప్రభుత్వాలు సేవరంగా నుం చి తప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయని ముఖ్యంగా విద్యా,వైద్య రంగాలను పూర్తిగా వదిలేసి కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్నాయని వి మర్శించారు.ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందించాలని డిమాండ్ చేశారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ట్రస్ట్ ను నిరంతరాయంగా నిర్వహిస్తున్న నిర్వాహకులను  ప్రత్యేకంగా అభినందించారు. ఆల్పాహారాన్ని ఏర్పాటు చేసిన కాళ్ల రామారావు ట్రస్టుకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ప్రముఖ వైద్యులు డాక్టర్ సి. భారవి మాట్లాడు తూ...సుబ్బయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి కేవలం 100రూపాయలకే నెలకు సరిపడా బిపి,షుగర్ మందులు అందించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్,మున్సిపాలిటీ కార్యదర్శి ఉరడీ సుదర్శన్ రెడ్డి,రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు,జిల్లా కమిటీ స భ్యులు షేక్ బషీరుద్దీన్,డివిజన్ కమిటీ సభ్యులు నందిగామ కృష్ణ,ప్రతాపనేని వెం కటేశ్వర్లు,మండల నాయకులు తోట నరేష్ రెడ్డి,గోగుల నాగరాజు తదితరులు ఉన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన టూ వీలర్స్ మెకానిక్ లు



**సత్తుపల్లి జూలై05(ప్రజా జ్యోతి)**పట్టణంలోని రాజీవ్ నగర్ లో గల మరోజు చంద్ర శేఖర్,దేవి సీతామహాలక్ష్మి వారి కుమార్తె వెంకట ఉమా పావని నూతన వస్త్ర అలంకరణ కార్యక్రమం వారి స్వగృహం నందు, ఆదివారం ఏర్పాటు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి టూ వీలర్స్ మెకానిక్ వెల్ఫేర్ అసోసియేషన్ హాజరై చిన్నారికి అక్షింతలు వేసి,ఆశీర్వదించారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని దీవించారు. ఈ కార్యక్రమంలో టు వీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు భాస్కరరావు, ఉపాధ్యక్షులు హకీమ్,బాజీ, మురళి, రహీం,అబ్దుల్లా, చారి,రవి, శ్రీకాంత్,శేఖర్,సుధాకర్, చిన్న బాజీ,శివ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్ధిక సహాయం



**కారేపల్లి, జూలై 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం, అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని భిక్య తండా గ్రామంలో ఆదివారం అనారోగ్యంతో బాదావత్ రాములు మరణించినాడు. ఆయన భౌతిక కాయానికి సర్పంచ్ దండు ప్రవీణ్ నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన వ్యక్తిగత సంత్వన నిధి నుండి ₹5,000/– ఆర్ధిక సహాయం అందజేసారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశానుసారం, ఆయన ప్రధాన అనుచరుడు ఎస్ ఎన్ నాయక్ మరణించిన కుటుంబానికి దశదిన కార్యక్రమం నిమిత్తం 100 కిలోల బియ్యం అందజేస్తానని హామీ ఇచ్చారు. బిక్యా తండలో మరణించిన వ్యక్తిని దహన సంస్కారం చేయుటకు స్థలము లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం గమనించిన సర్పంచ్ చొరవతో తులసియా తండ పక్కన స్మశాన వాటిక ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొని మృతునికి నివాళులర్పించారు.

## కోట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు



**కారేపల్లి, జూలై 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయల పల్లి కోట మైసమ్మ దేవాలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించినారు. ఈ ప్రత్యేక పూజలు భాగంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ శాఖ భద్రాద్రి(4వ)జోనల్ అధికారి పోతుల అపర్ణ, ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకురాలు పగడాల సరళ,కాంగ్రెస్ నాయకురాలు పగడాల మంజుల అమ్మవారిని దర్శించుకున్నారు.వివిధ ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రధాన అర్చకుడు కొత్తలంక కైలాస శర్మ ఆధ్వర్యంలో అభిషేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ ఉద్యోగులు పగడాల మోహన్ కృష్ణ, పర్సా సాయి తదితరులు పాల్గొన్నారు.

# తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిద్దాం

- సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్
- తూము ప్రకాష్ రావు జ్ఞాపకార్థంగా బీపీ, షుగర్ 80వ క్యాంపు విజయవంతం



**బోనకల్, జులై 5 (ప్రజా జ్యోతి):** పేద, దళిత ప్రజల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన తూము ప్రకాశరావు ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ మండల సమితి సభ్యులు తూము ప్రకాశరావు అన్నారు. మండల కేంద్రంలోని తూము ప్రకాశరావు భవన్ లో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం ప్రతి నెల మొదటి అదివారం నిర్వహించే బిపి, షుగర్ 80వ ప్రత్యేక క్యాంపు విజయవంతమైంది. ఈ నందర్భంగా తూము రోషన్ కుమార్ మాట్లాడుతూ... ప్రస్తుత మధిర తాలుకాలోని పల్లెలు అభివృద్ధి చెందాయంటే ఆనాడు కమ్యూనిస్టు నాయకులు చేసిన త్యాగాల ఫలితాలేనని అన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం, ముఖ్యంగా దళితులు అభివృద్ధి కోసం ఎందరో కమ్యూనిస్టు నాయకులు పోరాటాలు చేశారని, ఆ పోరాటాల కోసం తమ జీవితాలను త్యాగం చేశారన్నారు. కలకోట, రాయన్నపేట గ్రామాల అభివృద్ధి చెందడం కోసం, ఆ గ్రామాల్లోని దళితులు అభివృద్ధి బాటలో నడవడానికి సమసమాజ రాజ్యం తేవడానికి తూము ప్రకాశరావు అమరుడయ్యారన్నారు. కలకోట, రాయన్నపేట గ్రామాల్లో ఎస్సీ కాలనీ నిర్మాణం కోసం, దళితులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం కలకోట చేపల సోసైటిని దళితులకు చెందేలా ప్రకాశరావు పోరాటం చేశారని, ఆ పోరాటంలో ఆయన సఫలీకృతడయ్యారన్నారు. కలకోట, రాయన్నపేట, ఆళ్లపాడు, సిలివురం, మల్లవరం గ్రామాల్లో భూపోరాటం ద్వారా బంజరు భూములను పంపిణీ చేశారని గుర్తుచేశారు. ఆ పోరాటం ఫలించడం సహించలేని పెత్తందారీ వర్గాలు ప్రకాశరావుని దారుణంగా అంతమొందించారన్నారు.నేటికి ప్రకాశరావు మరణించి 43 ఏళ్లు అవుతున్నా ఈ ప్రాంతంలోని ప్రజలు ఆయన గుర్తు పెట్టుకున్నారంటే ఆయన త్యాగం ఎంతో గొప్పదో ప్రస్తుత యువత ఆలోచన చేయాలని అన్నారు. నాటి నేటి నుండి వరకు ప్రకాశరావు ఆశయాలను కొనసాగిస్తూ, మా కుటుంబమంతా ఆయన బాటలోనే నడుస్తున్నామని అన్నారు. ఈ క్యాంపులో వైద్యులు సదానందం, మధుసూదన్ లు వైద్యసేవలందించగా, క్యాంపు నహాయకులు క్యాంపును నిర్వహించారు. ఈ క్యాంపుకు 100 మంది పేషెంట్ల కు పరీక్షలు నిర్వహించి, నెలకు సరిపడ నాణ్యమైన మందులు పంపిణీ చేశారు.సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, సిపిఐ మండల నాయకులు ఆకెన పవన్, ఏలూరి పూర్ణచంద్, టిడిపి నాయకులు దుగ్గి భద్రయ్య, క్యాంపు సహాయకులు గిరి, గోపి తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ ప్రవేట్ ఎలక్ట్రిషియన్ మృతి



**నేలకొండపల్లి, జూలై 5 ప్రజా జ్యోతి:**ప్రమాదవశాత్తు విద్యుత్ షాకు కు గురై ప్రవేట్ ఎలక్ట్రిషియన్ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మండలం లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని బోదులబండ గ్రామపంచాయతీ లో స్థానిక ప్రవేట్ ఎలక్ట్రిషియన్ షేక్ జమీర్ (42) గత వారం రోజుల క్రితం పంచాయతీ లో వీధి లైట్లు వేస్తుండుగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం ఖమ్మం తరలించారు. ఖమ్మం లో పరిస్థితి విషమించటంతో హైద్రాబాద్ కు తరలించారు. వారం రోజుల నుంచి అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందాడు. మృతుడుకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతి పట్ల సర్పంచ్ కట్టెకోల నాగార్జున, పంచాయతీ కార్యదర్శి ఆలీ లు సంతాపం ను వ్యక్తం చేశారు.

## సిసి రోడ్డుకు శంకుస్థాపన చేసిన సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో ఆదివారం సర్పంచ్ బొగ్గులు గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు శంకుస్థాపన చేశారు అనంతరం రాజుపాలెం సొసైటీ లో మొక్కలు నాటారు .ఈ కార్యక్రమంలో మధిర,ఏఎంసి చైర్మన్ బండారు నరసింహారావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి , ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి రాజుపాలెం సొసైటీ అధ్యక్షులు వెన్నపూస కృష్ణారెడ్డి ,మండల ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి మండల క్రమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అధ్యక్షుడు కర్నాటి సుధాకర్ రెడ్డి , మరియు వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరరావు మండల కాంగ్రెస్ నాయకులు రమేష్ మరియు వివిధ హోదాలలో ఉన్న మండల మరియు గ్రామ నాయకులు, మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవే కారేపల్లి సోసైటీ ముఖ్య ధ్యేయం

- సోసైటీలో ఘనంగా వనమహోత్సవం



**కారేపల్లి, జూలై 5, ప్రజా జ్యోతి:** కారేపల్లి సోసైటీ నిరంతరం రైతు క్షేమం కొరకు నడుస్తుందని సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, సింగరేణ గ్రామ పంచాయతీ సర్పంచ్ మేదరి వీరప్రతాప్(టోనీ)లు అన్నారు. సహకార వారోత్సవాలలో భాగంగా ఆదివారం ప్రత్యేక మహాజన సభ నిర్వహించారు. ఈసభలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు సోసైటీ ద్వారా చిత్తశుద్దితో అమలు జరుగుతున్నాయన్నారు. రైతులకు యూరియా నిరంతరం అందుబాటులో ఉంచుతూ రైతులకు సోసైటీ మరింత చేరువైందన్నారు. సొసైటీ పరిధిలో 6 యూరియా విక్రయ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. రైతులకు మరింత సేవ చేయటానికి రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్.పీ.వో) ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎఫ్.పీ.వో ద్వారా రైతుల వ్యవసాయ అవసరాలు తక్కవ ఖర్చుతో తీర్చే ఏర్పాటు జరుగుతుందన్నారు. ఎఫ్.పీ.వో ద్వారా పంటలపై తక్కువ ఖర్చుతో పురుగుమందు పిచికారి చేయటానికి డ్రోన్ యంత్రం తీసుకరానున్నట్లు తెలిపారు. ఎఫ్.పీ.వో లో రూ.2వేలు వాటాధనం కట్టి సభ్యులుగా చేరితే కేంద్రప్రభుత్వం మరో రూ.2 వేలు ఇస్తుందని వీటితో రైతుల అవసరాలు తీర్చుతూ సభ్యులుగా ఉన్న వారి లాభాలు పొందవచ్చన్నారు. సంఘంలో రుణాలు తీసుకున్న వారి తప్పని సరిగా తమ రుణాలను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. రెన్యూవల్ చేసుకోకపోతే అధిక వడ్డీ భారం, న్యాయపరమైన చర్యలకు బాధ్యులు అవుతారన్నారు. సకాలంలో వడ్డీలు చెల్లించి 3శాతం వడ్డీ రాయితీ పొందాలని సూచించారు. అనంతరం సోసైటీ అవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈకార్యక్రమంలో సోసైటీ కార్యదర్శి బొల్లు హనుమంతరావు, సోసైటీ డైరక్టర్లు దేగల ఉపేందర్, అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోషయ్య, మధ్యాహ్నపు శ్రీను, వడ్డె ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

- వేడుకలలో పాల్గొన్న మంత్రి శ్రీనివాసరెడ్డి తో పాటు పలువురు



**నేలకొండపల్లి, జూలై 5 ప్రజా జ్యోతి :** మండలం లోని బోదులబండ లో ఆది వారం నిర్వహించిన ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్యఅతి ధిగా రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు. నిర్వహించారు. నిర్వహకులు' ఏర్పా టు చేసిన అన్నదానం ను ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల మధ్య ఐక్యత ను పెంపొందిస్తాయని అన్నారు. అమ్మ వారి కృపాకటాక్షా లతో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉం డాలని ఆకాంక్షించారు. సకాలంలో వర్షాలు కురిసి తెలంగాణ ప్రజలు పాడి ' పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం నిరం తరం కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కట్టెకోల నాగార్జున, కాంగ్రెస్ మండలా ధ్యక్షుడు కొడాలి గోవిందరావు, జిల్లా అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగ రాజు, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజిని, దండా పుల్లయ్య, దండా నవీ న్, దండా నరసింహారావు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు. మండ లంలో బోదులబండలో జరిగిన ముత్యాలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్ర మంలో బీజెపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేవైయం జిల్లా అధ్య క్షుడు అనంతు ఉపేందర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నూతి సత్యనారా యణ, బీఆర్ఎస్ నాయకులు పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్రెడ్డి తదితరులు వేర్వేర్ గా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రశాంతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఎండీ డాక్టర్ కె. భరత్ బాబుకు జన్మదిన శుభాకాంక్షలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రశాంతి మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎండీ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ కె. భరత్ బాబు జన్మదినాన్ని పురస్కరించు కుని పలువురు ప్ర ముఖులు శుభా కాంక్షలు తెలిపారు. మన గ్రామ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ, కొనిజర్ల మండల మాజీ వైస్ ఎంపీపీ తాళ్లూరి చిన్న పుల్లయ్య , అలా గే టి ఐ ఎన్ జి ఓ ఖమ్మం జిల్లా ఫోరం ఆర్గనైజింగ్ సెక్రటరీ, పెద్దగో పతి గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యులు శ్రీ ఎస్.కే. బీబు సాహెబ్ డాక్టర్ భరత్ బాబును మర్యాదపూ ర్వకంగా కలిసి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే శారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, డాక్టర్ భరత్ బాబు వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారని కొని యాడారు. భవిష్యత్తులో మరింత ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. డాక్టర్ భరత్ బాబు తమకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీతంపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నిక



**చింతకాని జులై 05 ప్రజాజ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మరియు డిసిసి అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఆదేశాల మేరకు జోనల్ ఇంచార్జ్ బందేల నాగార్జున, నాగసూరా రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు సీతంపేట గ్రామంలో నూతన కాంగ్రెస్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొని అందరూ ఏకగ్రీవంగా అధ్యక్షుడిగా కొత్తపల్లి బసవయ్యను, ఉపాధ్యక్షుడిగా నారపోగు మల్లికార్జున రావు, కార్యదర్శులు గా మణికల వెంకటేశ్వర్లు, ఆవుల లింగయ్య, పోలూరి పుల్లా రావు, బూర వెంకట్రావు, షైక్ హుస్సేన్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆళ్ల పానకాలరావు, వేగ్గళం పాండురంగ చారి, కాటమనేని పుల్లయ్య జాల శ్రీనివాసరావు, కాంపాటి వెంకటేశ్వర్లు, నారపోగు యాకోబు, నారపోగు వెంకటేశ్వర్లు, బయ్యన నారాయణ, ఆళ్ల మాధవరావు, పోలూరి శ్రీనివాసరావు, తోటకూరి నాగేశ్వరావు, ఆళ్ల అజయ్, బ్రహ్మం, వీరబాబు, చేబ్రోలు నాగేశ్వరావు, నారపోగు కోటయ్య, జాన్ సామేలు, రాగ వెంకట్రావు, పూర్ణ, గోపి, బాబురావు, పణితి గోపి, పణితి కొండలు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో సహకార సంఘం వారోత్సవాలు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని రాజుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నందు సహకార వీక్ వారోత్సవాల్లో భాగంగా 7వ, రోజున సంఘ అధ్యక్షులు శ్రీ వెన్నపూస కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులుతో మరియు రైతులతో కలిసి మొక్కలు నాటడం జరిగింది ఈకార్యక్రమంలో వెంకటాపురం గ్రామ సర్పంచ్ బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ అధ్యక్షులు బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి మధిర ఏఎంసి చైర్మన్ బండారు నరసింహ రావు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస రెడ్డి ఏఎంసి డైరెక్టర్ గుడేటి బాబు రావు ఎర్రుపాలెం మండలం కెమిస్ట్, డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి రాజుపాలెం కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ వెన్న పూస వెంకట రెడ్డి యన్నం పిచ్చి రెడ్డి శీలం వెంకటరామిరెడ్డి వెంకటపురం గ్రామపంచాయితీ సెక్రెటరీ వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు గౌర్రాజు మల్లీశ్వరి సంఘ డైరెక్టర్లు బూసిపల్లి వెంకటరెడ్డి ,కోగంటి నాగేశ్వరావు కర్నాటి రామ కోటా రెడ్డి వెంకటాపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు ఎర్రు వెంకటేశ్వరావు రాజుపాలెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు భూసుపల్లి తిరుమల రెడ్డి నరసింహ పురం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ వేమిరెడ్డి రంగారెడ్డి జంగా కోటిరెడ్డి సోమనాథ్ రెడ్డి మేకల రమేష్ ,సంఘ సీఈవో మోహన్ రావు గారు సిబ్బంది కుంపటి శ్రీనివాసరావు ,నవీన్ ,నరేష్ పాల్గొనడం జరిగింది.

## గిరిజన గురుకుల పాఠశాలను సందర్శించిన జోనల్ అధికారి



**కారేపల్లి, జూలై 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రంలో గల కవిత ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న ఇల్లందు తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ గురుకుల పాఠశాలను భద్రాద్రి (ఫోర్త్) జోనల్ అధికారి పోతుల అపర్ణ ఆదివారం సందర్శించారు. ముందుగా వంటశాలకు వెళ్లి నిర్వాహకులతో మాట్లాడి విద్యార్థులకు అందజేస్తున్న మెనూను పరిశీలించారు. అనంతరం తరగతి గదులలోకి వెళ్లి సబ్జెక్టుల వారిగా విద్యార్థుల ప్రతిభను తెలుసుకున్నారు. విద్యార్థుల తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదులు, వసతి గృహాల నిర్వహణను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం, నాణ్యమైన భోజనం సమయానికి అందుతుందో లేదో తనిఖీ చేశారు. విద్యా ప్రమాణాలు, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ అన్ని గ్రూపులలో తక్షణ ప్రవేశాల (స్పాట్ అడ్మిషన్)ను కల్పించుటకు గాను సోమవారం ఖమ్మం జిల్లా వారికీ తిరుమలయపాలెంలో బాలురు, టేకులపల్లిలో బాలికలకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లిలో బాలురకు, ములకలపల్లిలో బాలికలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గురుకుల సంక్షేమ పాఠశాలలు, కళాశాలల నిర్వహణపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. విద్యార్థులకి ఎటువంటి అసౌకర్యాలు కలిగించకుండా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మౌలిక వసతులు, నాణ్యత ప్రమాణాలను పాటిస్తుందన్నారు. ఆమె వెంట పాఠశాల ప్రిన్సిపల్ వాణి, వైస్ ప్రిన్సిపల్ రత్నలత, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## చిన్నారిని పరామర్శించిన సర్పంచ్ మేదరి టోనీ



**కారేపల్లి, జూలై 5, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి బీసీ కాలనీకి చెందిన పోతర్ల రాకేష్ శ్రావణిలా కుమారుడు విఘ్నేష్ కిడ్నీల వ్యాధి తో చికిత్స పొందుతు న్నాడు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ మేదర వీర ప్రతాప్ టోనీ ఆదివారం ఆ బాలుడిని, ఆ కుటుంబాన్ని పరామర్శించి ఉన్నత చికిత్స కోసం హైదరాబాదులోని ప్రముఖ ఆసుపత్రిలో చేర్పించి ఆ బాలుడికి, ఆ కుటుంబానికి అండదండగా ఉంటానని హామీ ఇచ్చారు. వెంటనే స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రామదాసు తో ఫోన్లో మాట్లాడి ఈ విషయం తెలపగా ఆసుపత్రి సిబ్బందితో మాట్లాడతానని అన్ని విధాలుగా సహకరిస్తానని బాలుడికి మంచి చికిత్స అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. బాలుడు తొందరగా కోలుకోవాలని భగవంతుని కోరుకుంటున్నానని సర్పంచ్ పేర్కొన్నారు.

## ఘనంగా సహకార సంఘం వారోత్సవాలు

**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి** మండల పరిధిలోని తక్కెళ్ళపాడు గ్రామం లో జాతీయ సహకార వారోత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించారు డిసిసిబి డైరెక్టర్ మరియు పిఎసిఎస్ అధ్యక్షులు అయిలూరి వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన భారత ప్రభుత్వం సహకారం మంత్రుత్వ శాఖ ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జాతీయ సహకార వారోత్సవాలు నిర్వహించారుసహకర్– సే– సమృద్ధి అనే నినాదంతో ప్రభుత్వ ఆదేశాలు మేరకు సంఘం నందు మహాజన సభ ఏర్పాటు చేసి మొక్కలు నాటారు సంఘం చేపట్టవలసిన వివద కార్యక్రమాలపై చర్చించి తీర్మానం చేశారు ఈ సమావేశానికి అధ్యక్షులు మరియు పాలకవర్గ సభ్యులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

